క్లుప్తంగా

ఆలయానికి మైక్ సెట్ వితరణ

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని జంబి హన్మాన్ దేవాలయానికి ముంబైకి చెందిన కమ్మర్‌పల్లి వాస్తవ్యుడు పోతం సంజీవ్ మైక్ సెట్ వితరణ చేశారు. మంగళవారం ఆలయంలో కమిటీ సభ్యులకు మైక్ సెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో పురోహితుడు రమేష్ చంద్ర శాస్త్రి, రెంజర్ల గంగారాం, బాలాగౌడ్, రాజశేఖర్, యాదగిరి పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నందిపేట్(ఆర్మూర్): సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతి పోస్టర్లను ఆవిష్కరించారు. జూన్ 26న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వర్ధంతి వేడుకలు జరుగుతాయని ప్రజాపంథా జిల్లా నాయకులు కె. గంగాధర్ తెలిపారు. సాయరెడ్డి, దేవన్న, శ్రీకాంత్, రాజమణి పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

భీమ్‌గల్: ప్రజాపంథా మార్గ నిర్దేశకుడు డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతిని విజయవంతం చేయాలని కోరుతూ ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వర్ మంగళవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడారు. మండల నాయకుడు అరవింద్, గంగాధర్, రాజశ్వర్, అశోక్, సతీష్ పాల్గొన్నారు.

మహిళలకు ఆరోగ్యపరీక్షలు

ఆర్మూర్‌టౌన్: పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మహిళలకు డాక్టర్ అయేషా వైద్య పరీక్షలు నిర్వహించారు. 123 మంది మహిళలను పరీక్షించి 11 మంది రక్త నమూనాలను సేకరించారు. సమస్యలు ఉన్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఆరోగ్య పర్యవేక్షకుడు చంద్రశేఖర్‌పాల్గొన్నారు.

సీఐగా పదోన్నతి పొందిన ఎస్సైకి సన్మానం

రుద్రూర్: రుద్రూర్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ సీఐగా పదోన్నతి పొందిన రవీందర్‌ను మంగళవారం సులేమాన్‌నగర్ గ్రామ సర్పంచ్ ఖాదర్ ఆధ్వర్యంలో నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన రాజకళాకు..

కమ్మర్‌పల్లి: హాసాకొత్తూర్‌లో తెలంగాణ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన రాధరపు రాజకళాను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సన్మానించారు. మంగళవారం విద్యా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా జీపీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగు పద్మ, ఉప సర్పంచ్ రాజేశ్వర్, పాలక వర్గం పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు.

అభినందనలు

రెంజల్(బోధన్): పదవ తరగతిలో మండల టాపర్‌గా 10 జీపీఏ సాధించిన ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎస్‌కే ఇజార్‌ను స్థానిక సర్పంచ్ మర్ల రమేశ్ కుమార్ సన్మానించారు. రూ. 5 వేల నగదును అందించి ప్రోత్సహించారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల పాఠశాలల్లో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

అధికారుల నిలదీత

నవీపేట: స్థానిక ఎంపీపీ సంగెం శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పలు అభివృద్ధి పనులపై అధికారులను నిలదీశారు. నవీపేట నుంచి బాసర వరకు వెళ్లే ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని పలువురు కోరారు. అలాగే హెచ్‌ఐవీ గురించి మారుమూల గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. సిరన్‌పల్లి, మోకన్‌పల్లి గ్రామాలలోని సమస్యలను పరిష్కరించాలని సర్పంచులు సుధాకర్‌రావ్, సుధాకర్‌లు అధికారులను నిలదీశారు.

ఉత్తమ సేవలకు సత్కారం



బోధన్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం న్యూకలెక్టరేట్‌లో జరిగిన విద్యా దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి ఘనంగా సత్కరించారు. బోధన్ మండలం కొప్పర్గ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్, సాలూర మండలంలోని హున్సా ఎస్‌ఎంసీ చైర్మన్ చంద్రకాంత్, పదవ తరగతి పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థిని ప్రణవిని డీఈవో దుర్గప్రసాద్ సత్కరించి అభినందించారు.

సెల్‌ఫోన్ అప్పగింత

మాక్లూర్: మండల కేంద్రానికి చెందిన కట్ట రాబిసన్ తన సెల్‌ఫోన్‌ను ఇటీవల పోగొట్టుకున్నాడు. సెల్‌ఫోన్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేసిన పోలీసులు పోయిన సెల్‌ఫోన్‌ను గుర్తించి మంగళవారం బాధితుడు కట్ట రాబిసన్‌కు ఎస్సై యాదగిరిగౌడ్, నార్త్ జోన్ సీఐ సతీష్ ఆధ్వర్యంలో అందజేశారు.

ఘనంగా విద్యా దినోత్సవం



మాక్లూర్: బహుమతులు అందజేస్తున్న ఎంపీడీవో



వర్నిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



వేల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో..



ఎడపల్లి పాఠశాలలో పుస్తకాలు అందజేస్తున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితయాదవ్, తదితరులు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాల్లో విద్యా దినోత్సవం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ర్యాలీలు తీశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 9 ఏళ్లలో విద్యా రంగంలో సాధించిన అభివృద్ధిని ఉపాధ్యాయులు ఈసందర్భంగా విద్యార్థులకు వివరించారు. మధ్యాహ్న భోజన పథకం, ఉచిత స్కూల్ యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు, పోషకాహారం పంపిణీ తదితర పథకాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేసిన కృషిని ప్రజాప్రతినిధులు వివరించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు – సాక్షి నెట్‌వర్క్



ఆర్మూర్‌టౌన్‌లో.. మున్సిపల్ చైర్‌పర్సన్ వినీత



హాసాకొత్తూర్‌లో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



ముప్కాల్‌లో వీధి నాటకం ప్రదర్శిస్తున్న విద్యార్థులు



కమ్మర్‌పల్లిలో.. ఎంఈవో



గాదెపల్లి పాఠశాలలో ..సర్పంచ్, ఎంపీటీసీ



హున్స జెడ్పీహెచ్‌ఎస్‌లో డిజిటల్ క్లాస్‌లను ప్రారంభిస్తున్న తహసీల్దార్, ఎంపీపీ



మోస్రాలో యూనిఫామ్స్ పంపిణీ ..



నందిపేటలో .. సర్పంచ్ సంబారువాణి



మచ్చర్లలో .. ఎంపీపీ పస్క నర్సయ్య

ఇంటింటికి బీజేపీని విజయవంతం చేయండి

- బీజేపీ నేత వడ్డీ మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న బీజేపీ నేత వడ్డీ మోహన్‌రెడ్డి

ఎడపల్లి(బోధన్): ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ నియోజకవర్గ నేత వడ్డీ మోహన్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఏఆర్‌పీ క్యాంప్‌లో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఈ నెల 21న నిర్వహించే యోగా డే కార్యక్రమాన్ని ప్రతి మండలంలో 3 నుంచి నాలుగు ప్రదేశాలలో ఏర్పాటు చేసి యోగ డే ప్రాముఖ్యతను వివరించాలన్నారు. విజయవంతం అయ్యేలా ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. 22న బీజేపీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను, రాష్ట్ర అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు తెలపాలన్నారు. బీజేపీ నాయకులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్, డివిజన్ నాయకులు శ్రీధర్, కమలాకర్‌రెడ్డి, జానకంపేట సర్పంచ్ సాయిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని దయానంద్‌నగర్ కాలనీలో క్షయవ్యాధిపై పట్టణ ఆరోగ్య పర్యవేక్షుడు చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి అని, గాలి తుంపర్ల ద్వారా మరొకరికి సోకుతుందని, ప్రజలు దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీబీ పర్యవేక్షకులు సోమశేఖర్, లావణ్య, రాజవ్వ, కవిత, మమత, పద్మలు పాల్గొన్నారు.

రూ.లక్ష రుణమాఫీ చేయాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నేతలు

ఆర్మూర్‌టౌన్: రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఆర్మూర్ తహసీల్ కార్యాలయం ఎదుట తెలంగాణ రైతు సంఘం నాయకులు ధర్నా నిర్వహించి తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తోగట్టి భూమేశ్వర్, రైతులు పాపన్న, చిన్నయ్య, సత్యనారాయణ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్ లయన్స్ క్లబ్‌కు 26 అవార్డులు



బోధన్‌టౌన్(బోధన్): లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ జిల్లా 320(డి) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన కనెక్ట్ అవార్డ్స్‌లో బోధన్ లయన్స్‌క్లబ్ అత్యధికంగా 26 అవార్డులు కైవసం చేసుకుందని క్లబ్ అధ్యక్షుడు ప్రతాప్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడారు. కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మి, మాజీ గవర్నర్ బసవేశ్వర్‌రావ్, లయన్ కోడాలి కిశోర్ కుమార్, వై. శ్రీనివాస్, నర్సింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలి



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్

ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం చేయించుకునేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రమేశ్ అన్నారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో మంగళవారం ఆర్మూర్ డివిజన్ స్థాయి వైద్యాధికారులు, రిపోర్టింగ్ అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లలతో ఆరోగ్య కార్యక్రమాల మీద సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అన్ని రకాల వైద్య సేవలు అందే విధంగా చూడాలన్నారు.

మోర్తాడ్ జీపీకి అవార్డు

మోర్తాడ్: దశాబ్ది సంబరాల్లో భాగంగా హరితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా మోర్తాడ్ గ్రామ పంచాయతీకి ఉత్తమ సేవా అవార్డు లభించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రుల చేతుల మీదుగా సర్పంచ్ భోగ ధరణి, కార్యదర్శి రామకృష్ణలకు ఉత్తమ సేవా అవార్డును అందించారు. సర్పంచ్, కార్యదర్శులను అభినందించారు.

సర్కారు బడుల బలోపేతానికి కృషి



దుస్తులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



పెర్కిట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నందిపేట్/మాక్లూర్/పెర్కిట్: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికే రాష్ట్ర ప్రభుత్వం 'మన ఊరు – మన బడి' పేరుతో కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నందిపేట మండలం వెల్మల్, మాక్లూర్ మండల కేంద్రం, ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్, మామిడిపల్లి ప్రైమరీ పాఠశాలల్లో జరిగిన విద్యా దినోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు ప్రభుత్వ పాఠశాలల్లో రోదన ఉంటే నేడు పరిపూర్ణ బోధన జరుగుతోందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆలోచనా విధానం విద్యకు వెలుగు తెచ్చిందని పేర్కొన్నారు. నూరు శాతం అక్షరాస్యత దిశగా ఆర్మూర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని చెప్పారు. కేసీఆర్ మానస పుత్రిక అయిన మన ఊరు– మనబడి ద్వారా సర్కారు విద్యకు జవసత్వాలు వచ్చాయన్నారు. పీజీ వరకు ఉచిత విద్య అందించాలన్న లక్ష్యంతో కేసీఆర్ తగు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు. నందిపేట జెడ్పీటీసీ యమున, ఎంపీపీ సంతోష్ రెడ్డి, సర్పంచ్ సాయమ్మ, జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, మాక్లూర్ ఎంపీడీవో క్రాంతి, తహసీల్దార్ శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత, వైస్ చైర్మన్ షేక్ మున్ను తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో ఆర్మూర్

నందిపేట్(ఆర్మూర్): ఆర్మూర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. నమస్తే నవనాథపురం కార్యక్రమంలో భాగంగా మంగళవారం తల్వేదలో పర్యటించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలోని సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ.. తల్వేద గ్రామంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎంపీ అరవింద్ జిల్లాకు పట్టిన భూతమని, వచ్చే ఎన్నికల్లో ఆయనకు డిపాజిట్ రాకుండా చేస్తామన్నారు. జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఎంపీపీ సంతోష్‌రెడ్డి, జడ్పీటీసీ ఎర్రంయమున ముత్యం, తల్వేద సర్పంచ్ పీఎస్ సాయరెడ్డి, ఎంపీటీసీ లింగం, పీఏసీఎస్ చైర్మన్ బొంకం గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య విద్యను అందించడమే లక్ష్యం



పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే షకీల్



బోధన్‌లో ఎన్‌డీసీసీబీని ప్రారంభిస్తూ..

- బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్

బోధన్‌టౌన్(బోధన్): ప్రతీ విద్యార్థికి నైపుణ్యతతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవం నిర్వహించి పట్టణంలోని పాండు ఫారం, శక్కర్‌నగర్, తీర్‌గల్లీ, గాంధీ నగర్ కాలనీల్లో నిర్మించిన పాఠశాలలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మన బస్తీ–మన బడి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో రూ. కోట్లు వెచ్చించి పాఠశాలలను పునరుద్ధరించామని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్ల లత, ఎంఈవో నాగ్‌నాథ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సోహెల్, కమిషనర్ ఖమర్ అహ్మద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ, ఏఎమ్‌సీ చైర్మెన్ వీఆర్ దేశాయ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, తహసీల్దార్ వరప్రసాద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రైతులు ఇబ్బంది పడకుండా చూడాలి

బోధన్‌టౌన్(బోధన్): ఆరుగాలం కష్ట పడి ధాన్యాన్ని పండించే రైతులు రుణాల కోసం ఇబ్బంది పడకుండా చూడాలని ఎమ్మెల్యే షకీల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గోశాల రోడ్డులో రూ.25 లక్షలతో నిర్మించిన బోధన్ సహకార కేంద్ర బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రుణాల కోసం బ్యాంకు వచ్చే రైతులకు ఇబ్బంది కలుగకుండా అధికారులు చూడాలని సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సోహెల్, ఎంపీపీ బుద్దెసావిత్రి, జెడ్పీటీసీ లక్ష్మి, కమిషనర్ ఖమర్ అహ్మద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఉద్యమకారులపై కేసులు సిగ్గుచేటు

కమ్మర్‌పల్లి: ఉద్యమకారులపై రాజద్రోహం కేసులు పెట్టడం సిగ్గుచేటని సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ నాయకులు సారా సురేష్ అన్నారు. ప్రజల తరపున ప్రశ్నించే నాయకులపై రాజద్రోహం కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ప్రజాపంథా ఆధ్వర్యంలో మంగళవారం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు అశోక్, కిషన్, బాలయ్య, సత్తెక్క, బాలకిషన్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఆవు, దూడలు కొనుగోలు చేయొద్దు



రెంజల్(బోధన్): ఆవులు, దూడలను కొనుగోలు చేయవద్దని బోధన్ రూరల్ సీఐ శ్రీనివాస్‌రాజ్ వ్యాపారులకు సూచించారు. సాటాపూర్‌లో మంగళవారం వ్యాపారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. గోవధ నిషేధ చట్టాన్ని ప్రతీ ఒక్కరు పాటించాలని పేర్కొన్నారు. పశువులను పరిమితికి మించి రవాణా చేస్తే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సర్పంచ్ ఎఖార్ పాష, రెంజల్ ఎస్సై సాయన్న పాల్గొన్నారు.

సమాచారం..

ఉచిత మెడికల్ క్యాంప్

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అపర్ణ ఆస్పత్రిలో బుధవారం యశోద ఆస్పత్రి వైద్య నిపుణులతో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. యశోద ఆస్పత్రి డాక్టర్ సుభేష్‌రావు వైద్యపరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందజేయనున్నారు. అలాగే ఎముకల గట్టిదనం తెలుసుకునే పరీక్ష ఉచితంగా నిర్వహిస్తున్నట్లు అపర్ణ, సిబ్బంది తెలిపారు.

నింబాచల క్షేత్రానికి నేడు మంత్రి రాక

భీమ్‌గల్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నింబాచల క్షేత్రంలో బుధవారం నిర్వహించే ఆధ్యాత్మిక దినోత్సవ కార్యక్రమానికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హాజరుకానున్నారని ఆలయ ధర్మకర్త నంబి లింబాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేయనున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	ఆదిపురుష్ (3డీ–తెలుగు) – 3.10 ది ఫ్లాష్ – 12.00, 6.55, 10.05
స్క్రీన్-2 –	ఆదిపురుష్ (3డీ–తెలుగు) – 8.00, 11.45, 3.30, 7.15, 11.00
స్క్రీన్-3 –	ఆదిపురుష్ (2డీ–తెలుగు) – 10.30, 2.15, 6.00, 9.45
స్క్రీన్-4 –	ఆదిపురుష్ (2డీ–తెలుగు) – 11.00, 2.45, 6.30, 10.15

సంక్షిప్తం

- **కిసాన్ ఖేత్ అధ్యక్షుడిగా సాయిలు**

రుద్రూర్: రుద్రూర్ మండల కిసాన్ ఖేత్ అధ్యక్షుడిగా అడ్ప సాయిలును నియమించారు. ఈ మేరకు మంగళవారం కిసాన్ ఖేత్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డిలు సాయిలుకు నియామక పత్రాన్ని అందజేశారు. సాయిలు మాట్లాడుతూ..రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

- **ముప్కాల్ మండల అధ్యక్షుడిగా బద్దం సాగర్‌రెడ్డి**

బాల్కొండ: కాంగ్రెస్ పార్టీ కిసాన్ ఖేత్ ముప్కాల్ మండల అధ్యక్షుడిగా కొత్తపల్లి గ్రామానికి చెందిన సహకార సంఘం డైరెక్టర్ బద్దం సాగర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అందుకు సంబంధించి ఎన్నిక పత్రాన్ని జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కిసాన్ ఖేత్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి మంగళవారం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, డైరెక్టర్ సందా రవి తదితరులు పాల్గొన్నారు.

వర్ని మండల అధ్యక్షుడిగా కిషన్

వర్ని: కాంగ్రెస్ పార్టీ వర్ని మండల కిసాన్ కేత్ అధ్యక్షుడిగా జాకోర గ్రామానికి చెందిన శనిగరం కిషన్‌ను అధిష్ఠానం నియమించింది. జిల్లా కేంద్రంలో మంగళవారం నియామకపత్రాన్ని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, కిషన్‌కు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ కేత్ అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాసుల బాలరాజు, వర్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ బాబా తదితరులు పాల్గొన్నారు.

- **రైతాంగ సమస్యలను పరిష్కరించాలి**

కమ్మర్‌పల్లి: ఖరీఫ్ సీజన్‌లో రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కమ్మర్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలని, ఏక కాలంలో రుణమాఫీ చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ సురేష్‌కుమార్‌కు అందజేశారు. నాయకులు అశోక్, బాలయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

- **ఎల్‌వోసీ అందజేత**

మాక్లూర్: మాందాపూర్‌కు చెందిన చాకలి చిన్న దేవలింగంకు మంగళవారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు రూ.2 లక్షల 50 వేల ఎల్‌వోసీ అందజేశారు. దేవలింగం బతుకు దెరువు కోసం దుబాయ్ వెళ్లగా.. అక్కడ అనారోగ్యం పాలై ఇటీవల తిరిగి వచ్చాడు. వైద్యులను సంప్రదించగా రూ. 8 లక్షల వరకు ఖర్చు అవుతాయని వెల్లడించారు. దీంతో బాధితుడు స్థానిక బీఆర్‌ఎస్ నాయకులను ఆశ్రయించాడు. వారు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రూ. 2 లక్షల 50 వేల ఎల్‌వోసీని ఇప్పించారు. నాయకులు గంగాధర్, సుంకరి రవిలు ఉన్నారు.

- **డిజిటల్ క్లాస్‌రూం ప్రారంభం**

ఎడపల్లి(బోధన్): మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియం పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యా దినోత్సవం సందర్భంగా మంగళవారం డిజిటల్ క్లాస్‌ను జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజిత యాదవ్ ప్రారంభించారు. ప్రభుత్వం అందించిన పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల శ్రేయోభిలాషులు, దాతలకు సన్మానం చేశారు. గ్రామ సర్పంచ్ ఆకుల మాధవి లత, ఎంపీటీసీ జావేద్ బాబా, ప్రధానోపాధ్యాయులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.